ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతీరావు పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సమాజంలో మార్పును కోరిన మొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలేనని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా కడప పాత బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో సామాజిక విప్లవ కారులైన మహాత్మ జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలు నిర్వహించుకోవడం గొప్ప శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి శేఖర్, నగర కార్యదర్శి మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు తస్లీమ్, ప్రసాద్, రమేష్, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి రాజు, జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశు, నగర కార్యదర్శి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూలో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జ్యోతి రావు పూలే బడుగు,బలహీన వర్గాల ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.అంజనేయ ప్రసాద్ అన్నారు. జ్యోతి రావు పూలే 197వ జయంతి సందర్భంగా యూనివర్సిటీ లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.అంజనేయ ప్రసాద్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజం కోసం అలాగే సమానత్వం, హక్కుల కోసం అహర్నిశలు ఎనలేని కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని,ఆయన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అలాగే రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మారావు పూలే అని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు కొనియాడారు. పులివెందుల పట్టణంలో మంగళవారం పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటరాములు మాట్లాడుతూ చిన సిపిఐ నాయకులు భారతదేశ గతిని ఉన్నతి వైపు మరలించిన మహానుభావుల్లో మహాత్మా జ్యోతీరావు పూలే ఒకరన్నారు. దళితుల పైన జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ డాక్టర్ అచ్చన్న మృతి పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం దుర్మార్గమని ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేసే విధంగా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన పోలీసు వ్యవస్థ ప్రభుత్వాలకు ఊడిగం చేయడం పార్టీల రంగుల పులుముకోవడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో సిపిఐ తొండూరు మండల కార్యదర్శి మురళి , ప్రసాద్ విద్యార్థి నాయకుడు బాబు, గురుబ్రహ్మ ఆచారి, అరుణ్ పాల్గొన్నారు.

మోదీ వ్యతిరేక విధానాలపై ప్రచార ఆందోళన: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 13 నుంచి నెలాఖరుల వరకు గ్రామ గ్రామాన ప్రచార ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోదీని గద్దె దింపండి- దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మతోన్మాద ,రాజ్యాంగ ,లౌకిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే.సి.బాదుల్లా, నాయకులు రామాంజనేయులు, బాలాజీ, నాగేశ్వరరావు, మల్లేశు లు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త: నీలి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో కడపలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగరంలోని పూలే విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలదండవేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మ పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా చైర్మన్ నూకల చిన్న కులయప్ప, రాష్ట్ర నేతలు నజీర్ అహ్మద్, వెంకటరమణారెడ్డి, రాష్ట్ర బీసీ నేతలు జోడు నాగరాజు, గాండ్ల కృష్ణమూర్తి, శ్రీనివాసులు, తిరుమలేష్, ఆరిపుల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసులు, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, లావణ్య, ఆనంద్ పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా యోగా టీచర్‌కు సన్మానం

విశాలాంధ్ర-కాశినాయన : కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలువేసి కమిటీ నిర్వాహకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉద్యమకారుడు గురుమూర్తి సార్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ తొలి సామాజిక విప్లవకారుడు వెనుకబడిన కులాల ఆరాధ్య దైవజ్ఞులు బలహీనవర్గాల దీన జన బాంధవులు సమసమాజ నిర్మాణ కృషివలుడు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డిని ఘనంగా పూలే కమిటీ సభ్యులు సన్మానించారు. సన్మానం అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆనాడు మహాత్మా జ్యోతిరావు పూలే జాతి కోసం నిరంతరం శ్రమించారన్నారు. అలాగే ప్రస్తుతం ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు సద్గురువులు రవిశంకర్ గురూజీ సమాజంలో ప్రపంచమంత మానవులకు రావలసిన హక్కులు అన్ని పొందాలనే సంకల్పంతో ప్రపంచవ్యాప్తంగా శాంతియుతంగా ఆధ్యాత్మికంగా ప్రజల ముందుకు వెల్తూ ప్రజలు ముందుకు నడిచేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య అంబవరం నారాయణరెడ్డి, అన్వర్ భాష, బీ సీ రమణ బీ సీ సంఘం సారధులు,గోపాల స్వామి యాదవ్ పూలే ఉత్సవ కమిటీ చైర్మన్, వజ్రాల వెంకటస్వామి వైస్ చైర్మన్, విగ్రహ నిర్మాణ కమిటీ పి అనిల్ కుమార్ రాజు, అధ్యక్షులు బద్వేల్ నియోజకవర్గ జాతీయ బీ సీ సంఘం డాక్టర్ మునెయ్య మున్సిపల్ వైస్ చైర్మన్, డాక్టర్ మీనాక్షి రెడ్డి డిప్యూటీ రిటైర్డ్ సివిల్ సర్జన్, పి శ్రీనివాసులు రెడ్డి సృజన్ స్కూల్ కరస్పాండెంట్, జై భారత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురవయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, యు రమణ యాదవ్, ఓ ఎస్ వి ప్రసాద్ జి మునిస్వామి పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతికి ఘన నివాళులు

విశాలాంధ్ర-కొండాపురం: బలహీన వర్గాల ఆరాధ్య దేవుడు మహాత్మ జ్యోతిరావు పూలే 179వ జయంతి సందర్భంగా సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం, అణగారిన వర్గాల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని ఆయన నేపథ్యం గురించి ఆయన చేసిన సేవలను కొనిఆడారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనకుండా ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు, గృహ నిర్భంధాలు చేయడం వారి అహంకారానికి నిదర్శనం అని ప్రజలు వారికి తగిన గుణపాఠం చెపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ ప్రభాకర్, నాగన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు జయంతు, రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం హాస్యాస్పదం: కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ నజీర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ పీఎమ్‌డీ నజీర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ 46నెలల జగన్ పాలనలో దంచుడే దంచుడు-బాదుడే బాదుడు కార్యక్రమం అమలు అయిందని, అన్ని వస్తువుల ధరలు, అన్ని ఛార్జీలు, పన్నులు పెరిగాయని అన్నారు. జగన్ పాలనలో గన్ కల్చర్, గంజాయి కల్చర్ పెట్రేగి పోయాయి అని, ల్యాండ్, శాన్యాండ్, మైన్, ఎర్రచందనం, బియ్యం మాఫియాలు చెలరేగిపోయాయని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉందని, వరప్రసాదిని పోలవరం ప్రశ్నార్థకం అయిందని, సంజీవిని లాంటి ప్రత్యేక హొదా ఊసే లేదని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ బాబు, భాస్కర్, రవిశేఖర్, మస్తాన్, లాజమ్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో ఎమ్మెల్యే సుధీర్

సంక్షేమ పథకాల అమలుపై ఆరా
పెద్దనపాడులో నేతలకుఘనస్వాగతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే దా.మూలె సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలుకరించారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. మెజారిటీ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుతోందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో కూడిన స్టిక్కర్లను పలు ఇళ్లకు అతికించి ఆయా కుటుంబాల సభ్యులకు ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ప్రజల నుండి సానుకూల స్పందన రావడంతో ఆయన హర్షం వ్యక్తం చేస్తూ 2024 ఎన్నికల్లో కూడా తమ విజయానికి గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన వినతి చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ మార్తల సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు, పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ మండల ఇన్‌చార్జి సురేంద్రారెడ్డిలను గ్రామానికి చెందిన పలువురు దుశ్శాలువలు, గజమాలలతో ఘనంగా సత్కరించారు. శీతల పానీయాలు, తేనేటి విందు ఇచ్చేందుకు పోటీలు పడ్డారు. పలువురు మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. మధ్యాహ్నం సర్పంచ్ సాంబశివారెడ్డి శ్రేణులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎల్‌జీఆర్ బాబు, శివరామిరెడ్డి, నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. సాయంత్రం మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో జడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్యతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జగన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నా శీనుతో పాటు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాచకులతో భక్తులకు భయాందోళన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు ఎంతో పవిత్రంగా బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు దూరప్రాంతాల నుండి రావడంతో బ్రహ్మంగారిని దర్శించుకొని బయటికి వస్తానే చిన్న పిల్లలు, యాచకులు, వృద్ధులు సైతం వెంటపడి వేధిస్తూ డబ్బులు ఇవ్వకపోతే వారిని శాపనార్థలు పెట్టడం కనీసం వారు టిఫన్‌కు వెల్లిన వేధిస్తున్నారని, షాపింగ్ చేసేందుకు కూడ వారు అవకాశం ఇవ్వకుండా వేధిస్తున్నారని అధికారులు ఈ యాచకులపై చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లలు కూడ రోడ్లపైకి యాత్రికులకు వేధిస్తు..వెంటపడుతున్నారని వీళ్లను అరికట్టే అధికారులు లేరా అని ప్రశ్నిస్తున్నారు. కనీసం చిల్లల ఇవ్వకపోతే కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొని బయట టిఫన్ సెంటర్‌లో రూ.2నుండి రూ.3వరకు అమ్ము కొని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైన యాచకులను భక్తులను వేధించకుండా చూడాలని పలువురు తెలియజేశారు.

మంగళగిరిలో టీడీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రంజాన్ మాసం అంటే క్రమశిక్షణ, సేవ. ఖురాన్ ఆవిర్భవించిన నెలకు గుర్తుగా రంజాన్ పండుగ చేసుకుంటామన్నారు. మంగళగిరిలో సీ కె కన్వెన్షన్ హాల్లో చంద్రన్న ఇఫ్తార్ విందులో తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ నేను 40 ఏళ్లుగా రంజాన్ పండుగ లో భాగస్వామిని అవుతున్నామన్నారు.నాడు సిఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో మత సామరస్యాన్ని కాపాడిన పార్టీ తెలుగు దేశం పార్టీ ఉర్దూను రెండో అధికార భాషగా చేసిన ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వంపాలనలో సైతం ఉర్దూని తీసుకుని వచ్చి ప్రోత్సహించిన పార్టీ టీడీపీమైనారిటీ వర్గంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు 1985లోనే నాడు ఎన్టీఆర్ మైనారిటీ కార్పొరేషన్ తీసుకువచ్చారు.ముస్లిం సోదరుల కోసం హైదరాబాద్ లో శాసన సభ ఎదురుగా హజ్ హౌస్ కట్టి సదుపాయలు కల్పించి మక్కా యాత్రకు పంపింది మనమే అన్నారు.హస్ హౌస్ ఎత్తుపై నాడు సమస్య వస్తే ప్రత్యేక అనుమతులు ఇచ్చి దాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.2014 తరువాత ఎపిలో విజయవాడ, కర్నూల్ లో హజ్ హౌస్ లు కట్టాం. నవ్యాంధ్రలోనూ ఉర్ధూ యూనివర్సిటీ తెచ్చామన్నారు.ఇమాంలకు, మౌజంలకు గౌరవ వేతనం ఇచ్చిన ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వం దుల్హన్ అనే పథకం ద్వారా పేద ముస్లిం యువతులకు ఆర్థిక సాయం చేశాం. నాడు 50వేలు ఇచ్చామన్నారు.టీడీపీ అధికారం లోకి వచ్చి ఉంటే నేడు రూ. లక్ష ఆర్థిక సాయం ఇచ్చేవాళ్లమన్నారు.ఈ ప్రభుత్వం దుల్హన్ పథకం పై అనేక ఆంక్షలు పెట్టింది. 32 వేల మందికి రూ.163 కోట్ల ఆర్థిక సాయం దుల్హన్ పథకం కింద అందించామన్నారు.525 మంది ముస్లిం విద్యార్థులను విదేశాలకు పంపి చదివించామన్నారు.మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 10 లక్షల మందికి ఆర్థిక సాయం అందేలా చేశాం. తద్వారా వారికి ఉపాధి కల్పించామన్నారు.వైసీపీ ప్రభుత్వం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని మాట తప్పిందన్నారు. ఈ ప్రభుత్వంలో ముస్లిం వర్గంపై దాడులుపెరిగాయన్నారు.ముస్లిం లు అంతా రాష్ట్ర భవిష్యత్ కోసం అల్లాను ప్రార్థించాలి. తెలుగు దేశం రావాలి,రాష్ట్రం అభివృద్ధి కావాలి,రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ లో పాల్గొనడం నా అదృష్టం గా భావిస్తునామన్నారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అమీర్ బాబు మాజీ మంత్రి ఫరూక్ మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ మౌలానా అచ్చం నాయుడు జలీల్ ఖాన్ నజీర్ అహ్మద్ చాంద్ బాషా రాష్ట్ర నలుమూలల నుండి మత గురువులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శం: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శమని జిల్లా ఎస్పీ అన్బురాజన్ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పూలే సామాజిక తత్వవేత్తగా సమాజంలో అనేక విధాలుగా ప్రజలను చైతన్యం పరిచారని, ప్రజలలో అనాదికాలంగా పాతుకుపోయిన వివక్షలను నిర్మూలించుటకు తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని, ప్రపంచానికే జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్పీ బి.రమణయ్య, డిపిఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో 'భూపేష్'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రలో మంగళవారం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పప్పూరు గ్రామంలో పర్యటిస్తున్న లోకేష్‌ను భూపేష్ కలుసుకొని గజమాలతో సత్కరించారు. అనంతరం పాదయాత్రలో లోకేష్‌తో కలిసి భూపేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ జమ్మలమడుగు నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులను గురించి భూపేష్‌ను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. కాగా భూపేష్ వెంట టీడీపీ మండల బాధ్యుడు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు పెద్దనపాడు శ్రీనివాసులురెడ్డి, వెంకటాపురం బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, హనుమనగుత్తి రామమోహన్‌రెడ్డి, కలమల్ల శ్రేణులు చంద్ర, రాంప్రసాద్, శివశంకర్‌రావు, కుమార్ రాజా, రంగ, వెంకటకృష్ణ, తాళ్ల ప్రొద్దుటూరు శంకర్, వేల్పుచర్ల బాబు, ఎర్రగుంట్ల చాంద్‌బాష,పసుపుల రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కియాశీలక సామాజిక ఆలోచనాపరులు మహాత్మా జ్యోతిరావు పూలే

బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరామ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నేడు మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా బి.సి. సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో కడప నగరంలోని పూలే సర్కిల్లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కడప నగరంలోని 4వ డివిజన్, శాంతి నగర్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పూలే జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాల వేసిన బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్. తర్వాత పూలేపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేసి, పెన్నులు, స్వీట్లు, చాక్లెట్లు విద్యార్థులందరికీ పంచారు. ఈ సందర్భంగా బిసి. సంక్షేమ వేదిక, రాష్ట్ర అధ్యక్షులు, మాసా కోదండ రామ్, బి.సి. సంక్షేమ వేదిక కడప జిల్లా అధ్యక్షులు గంగాధర్ యాదవ్, వ్యాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభాకర్, తెలుగు ఉపాధ్యాయులు సుబ్బారాయుడు మాట్లాడుతూ అణగారిన వర్గాల వారికి సహజ, మానవ హక్కులను కల్పించడం కోసం తన జీవితమంతా పోరాడాడు. జ్యోతిరావు పూలే పాశ్చాత్య దేశాల్లోని ప్రజాస్వామ్య విలువలను సంస్కృతిని జీవన విధానాన్ని అధ్యయనం చేశారు. విద్యావ్యాప్తి కోసం ఆజన్మాంతం ఆధిపత్య వర్గాలతో అక్షర యుద్ధం చేసిన గొప్ప సంఘసంస్కర్త, అసమానతలను ఛేధించిన క్రాంతిరేఖ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, ఆదిగురువు మహాత్మ జ్యోతిరావు పూలే గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర యువజన అధ్యక్షులు, పీర్ల గంగాధర్ యాదవ్, బిసి నేతలు సుబ్బారాయుడు యాదవ్, బిసి సంక్షేమ వేదిక కడప జిల్లా అధ్యక్షులు గంగాధర్ యాదవ్, శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి చరణ్, ప్రగఢ కుమార్, శ్రీను, వెంకయ్య, కృష్ణ, రఘు, పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారాయుడు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకం చేశారు

విశాలాంధ్ర - కమలాపురం : నగర పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్‌గా రాజీనామా చేసినట్లు పోర్జరీ సంతకం చేశారని ఆ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల ఆరోపించారు. పంచాయతీ కార్యాలయం నగర పంచాయతీ అధికారికి వినతిపత్రం అందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 6వ తేదీన మున్సిపల్ కమీషనర్ కు రాజీనామా లేఖ ఇచ్చినట్లు దానిని కౌన్సిల్ సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీనామా చేయకపోయినా ఫోర్జరీ సంతకాలతో రాజీనామా చేసినట్లు కౌన్సిల్ ఆమోదించడంపై న్యాయపోరాటం చేస్తానన్నారు. ఈ విషయమై నగర పంచాయతీ మేనేజర్ రాంబాబు మాట్లాడుతూ కమీషనర్ కలెక్టర్ తో మీటింగ్ లో ఉన్నారని కౌన్సిలర్ ప్రమీల రాజీనామా చేశారని సంతకం ఫోర్జరీ కాదని ఒరిజినల్ సంతకమే అన్నారు. తన రాజీనామాపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి నిజ వర్గ రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి తెలుగుదేశం వార్డు కౌన్సిలర్ బాబు షఫీ పాపిలి శ్రీకాంత్ సురేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఆమె వెంట కమలాపురం టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-కడప రూరల్ : కుల వ్యతిరేక సామాజిక సంఘ సంస్కర్తగా సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతి సందర్భంగా కడప పాత బస్టాండ్ వద్ద వున్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ కడప నగర కార్యదర్శి యన్ వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రమణ్యం, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగడపూల మల్లిఖార్జున, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నగర కార్యదర్శి నారాయణ, మైనార్టీ రైట్స్ ఫోరం నేత దస్తగిరి, ఏఐటీయూసీ నగర నాయకులు గంజికుంట నాగరాజు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు వెంకటశివ, సుబ్రమణ్యం, మద్దిలేటి మాట్లాడుతూ దేశ సమాజ పునర్నిర్మాణానికి పూలే కృషి చిరస్మరణీయమన్నారు. సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు, మద్య పానం, ధూమ పానానికి వ్యతిరేకంగా మహిళలు విద్యావంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించి భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలను చేసి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళల విద్యాప్రదాతగా కీర్తింపబడ్డారన్నారు.

మాచుపల్లిలో జగనన్నే మా నమ్మకం

ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-సిద్దవటం : సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతున్నాయని నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మండలంలోని మాచుపల్లి గ్రామంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లి సర్పంచ్ మల్లు విజయభాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మేకల క్రిష్టారెడ్డి, గృహసారధులు నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, నారపురెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరిద్దాం:ఎంపిపి

విశాలాంధ్ర - చెన్నూరు : అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి మండలంలోని సమస్యలను పరిష్కరిద్దామని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల సభా భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలో రేషన్ పంపిణీ సరిగా జరగడం లేదని ఎం డి యు ఆపరేటర్లు రేషన్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని వారిపై రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని, గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించడంలో మా వంతు సహకారం అందిస్తామని, పైన పేర్కొన్న వాటిని తెలుపుతూ కొంతమంది అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. వీటికి స్పందించిన ఎంపీపీ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమన్వయ పరచాలని లేదా తక్షణం వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న) ఎంపీడీవో సురేష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీటీసీలు, సర్పంచులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అభివృద్దే జగనన్న లక్ష్యం

వైసీపీ మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : సంక్షేమ పథకాల అభివృద్ధి జగనన్న లక్ష్యమని మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, మండలాధ్యక్షురాలు పొత్తపి రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం అట్లూరు మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు ఉప్పుటూరు కాలనీ మద్దూరు కాలనీల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకొని ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ ప్రజలతో మమేకమవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రజలకు సంక్షేమ పథకాల మేనిఫెస్టోను వివరిస్తూ గత ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలని వారు ప్రజలను కోరారు. నవరత్నాల ద్వారా పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు జగన్‌ను ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఓబుల్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నరసారెడ్డి, పొత్తపి నరసింహ, పెంచలయ్య, శ్యామాలు, రాజా, డీలర్ సుబ్బయ్య పాల్గొన్నారు.

పోస్టర్ రాజకీయాలు తగవు

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక పోస్టర్ రాజకీయాలను ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్నారని జేసీఎస్ మండల సచివాలయం కన్వీనర్ చింతకుంట రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ ఎస్.కే.ఆర్ నగర్ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజంపేటలో కొందరు గుర్తు తెలియని దుండగుల రూపంలో మా నమ్మకం నువ్వే జగన్ అంటూనే రాజంపేట ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డిని విమర్శించేలా పోస్టర్లను వేయించడం హేయమైన చర్య అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గానికి మళ్ళీ మేడా మల్లికార్జున రెడ్డి ఎంఎల్ఏ అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, వెంకట్, జింకా ఓబుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

పక్కా గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలి: ఈఓపిఆర్డీ

విశాలాంధ్ర-సిద్దవటం : లబ్ధిదారులు పక్కా గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలని ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్ సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటం సచివాలయంలో మంగళవారం పక్కాగృహాల నిర్మాణాలపై వాలంటీర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థల పట్టాలను తీసుకుని నిర్మాణ పనులు మొదలు పెట్టని, గృహాలు పూర్తి చేయని లబ్ధిదారులను అవగాహన కల్పించేందుకు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్ళనున్నామన్నారు. బెస్మటం వేసి గోడలు కట్టని లబ్ధిదారులు, గోడలు నిర్మించి స్లాబ్ పనులు పూర్తి చేయని లబ్ధిదారుల వివరాలను వాలంటీర్లకు వివరించారు. నిర్మాణ పనులు మొదలు పెట్టని ఒక్కొక్క లబ్ధిదారుల వివరాలను వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు పూర్తి అయిన ఇళ్లకు విద్యుత్ మీటరును ఏర్పాటు చేసేందుకు ఆయా లబ్ధిదారుల వివరాలను వాలంటీర్లు సేకరించాలన్నారు. ఆయా లబ్ధిదారులు సంభందిత ఇంటి మంజూరు పత్రం, ఆధార్ కార్డును, ఫోటోను తదితర పత్రాలను సచివాలయంలో అందజేస్తే విద్యుత్ మీటరు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, సుప్రజ, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టండి

అనుమతి లేని వెంచర్లపై దృష్టి -'విశాలాంధ్ర' కథనానికి స్పందన

యర్రగుంట్లలో ఇష్టారాజ్యంగా వెంచర్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని కడప రోడ్డు క్రాంతినగర్‌లో భారీ వాహనాల రాకపోకల కారణంగా ధ్వంసం అయిన రోడ్డుకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని రాష్ట్ర రాజధానిలోని కమాండ్ కమ్యునికేషన్ సెంటర్ (సీసీసీఏపీ సెక్రటేరియట్) నుండి ఆదేశాలు వచ్చాయి. ఈ నెల 6వ తేదీన విశాలాంధ్ర దినపత్రికలో 'ఎర్రగుంట్లలో ఇష్టారాజ్యంగా వెంచర్లు ధ్వంసం అవుతున్న రోడ్డు' శీర్షికన వచ్చిన కథనంపై రాష్ట్ర పరిపాలన విభాగం స్పందించింది. ఆ మేరకు ఉన్నతాధికారులు ఇక్కడి పురపాలిక పట్టణ ప్రణాళికా విభాగం యంత్రాంగానికి ఉత్తర్వులు జారీ చేశారు. ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని అక్రమ వెంచర్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. క్రాంతినగర్‌లో వెంచర్ ఏర్పాటుకు వీలుగా భూమిని చదును చేసే ప్రక్రియలో భాగంగా భారీవాహనాలు మట్టిని తరలిస్తూ తిరగడంతో ఆ ప్రాంతంలో రోడ్డు దెబ్బతింది. ఈ నేపథ్యంలో స్థానికులు సదరు వాహనాలను అడ్డుకున్న విషయం కూడా విదితమే. ఈ నేపథ్యంలోనే ఆయా కథనాలు ప్రచురితమయ్యాయి. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు స్పందించి తగు ఆదేశాలు జారీ చేయడం విశేషం.

హామీలను అమలు చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం

టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సమయంలో జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలుచేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పూర్తిగా విఫలం చెందారని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ దా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు అమ్మవారిశాల వీధిలో 47వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో నేను ఉన్నాను..నేను విన్నాను అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక అందరిని మోసగించారని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అని అన్నారు. చంద్రబాబు నాయుడును ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాకి తిరుపతమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రమణ, వి.నరసింహులు, ఫక్రుద్దీన్, టీఎన్‌టీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, గోపవరం గౌస్, పట్నం బాషా, షాకీర్‌తో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

విశాలాంధ్ర-సిద్దవటం : సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని జగనన్న సచివాలయ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, మాధవరం సచివాలయం కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులు రెడ్డిలు అన్నారు. మండలంలోని మాధవారం -1 గ్రామంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలు చడకుండా, మతాలు చూడకుండా, రాజకీయాలకు అతీతంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సంక్షేమ పథకాల డబ్బులు జమ అయ్యేలా చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు అందాయా? లేదా? నని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు ఐదు ప్రశ్నలు వేసి వారి వద్ద సమాధానాలు తెలుసుకుని పుస్తకంలో నమోదు చేశారు. లబ్ధిదారుల ఫోన్ తో 8296082960 సీఎం ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ చేయించి జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను వారి ఇంటికి అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, ఎంపీటీసిలు లక్ష్మిరెడ్డి, శివయ్య, సింగిల్విండో డైరెక్టర్ నారాయణ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, జానపాటి సుబ్బరాయుడు, రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ శ్రీరామదాసు వెంకట్, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబా పూలే

విశాలాంధ్ర-బద్వేల్ : బడుగులకు స్ఫూర్తిదాత, బలహీన వర్గాలకు మార్గదర్శి, బాలికలకు విద్యా జ్యోతి, అణగారిన ప్రజలకు ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీబా పూలే అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని,ఐద్వా మహిళ సంఘము జిల్లా కమిటి సభ్యురాలు యం.గౌతమిలు కొనియాడారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో పూలే గారి 196వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ 1827 లో ఏప్రిల్ 11వ తేదీన పూణే పట్టణంలో పూలే జన్మించారని తెలిపారు. పూలే మానవతావాది, బడుగు బలహీన వర్గాలకు విద్య నేర్పడం, సంఘ సంస్కరణ, కుల నిర్మూలన, అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందారని ఆనాడే ఆయన చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు పి.చాంద్ బాషా, సిఐటీయు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి సి కొండయ్య, సిఐటీయు నాయకులు ఇ. రమణయ్య, వృత్తిదారుల సంఘం నాయకులు జి సుబ్బరాయుడు, కెవిపిఎస్ పట్టణ నాయకులు ఎస్ రాయప్ప, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు జి రమణ రెడ్డి, ఏ మల్లికార్జున, ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాళ్లు జి.అనంతమ్మ, రత్తమ్మ,వౌాక్షమ్మ, మస్తాన్ బీ,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

17 కోట్ల 53 లక్షలకు సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలో 2021-22 ఆర్థిక సంవత్సరం మధ్య కాలంలో 17కోట్ల 53 లక్షలకు ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులకు మార్చి 23 నుండి ఏప్రిల్ 9 వరకు గ్రామలలో తనిఖీ నిర్మావహించడం జరిగిందని అడిషనల్ పిడి ఖాదర్ భాష పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి, పంచాయతీరాజ్, ఫారెస్ట్, ఆర్డబ్ల్యూఎస్, ఎస్ఎస్ఏ, డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 17 కోట్ల 53 లక్షలకు పనులు చేయించారన్నారు. అన్ని విభాగాల తనిఖీలో నాలుగు లక్షల 12 వేల రూపాయలకు ఆధారాలు చూపించలేదన్నారు. ఈ కార్యక్రమంలో డివి ఓ యోగాంజనేయరెడ్డి, ఏపిడి, క్యూ సి సుధాకర్, ఎస్ఆర్ పి సుబ్బారావు, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ రాజ్ సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలకు తూట్లు పొడుస్తున్న బిజెపి, వైసిపి ప్రభుత్వాలు

డాక్టర్ అచ్చన్న కేసు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి -ఛలో విజయవాడను అడ్డుకోవడం జగన్ నిరంకుశత్వానికి నిదర్శనం జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలలో -అఖిలపక్ష పార్టీ ప్రజాసంఘాల ఆరోపణ

విశాలాంధ్ర-కడప రూరల్ : సాంఘిక సమానత్వం కోసం ఎంతో కృషి చేసిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలకు బిజెపి, వైసిపి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు గాలి చంద్ర, లక్ష్మిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, సత్తార్, బాబు బాయ్ మాట్లాడుతూ మంగళవారం సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న పూలే విగ్రహానికి వారు పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. విగ్రహం వద్ద కుల వివక్షకు గురి అయ్యి చంపబడ్డ డాక్టర్ అచ్చన్న కేసు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వేల సంవత్సరాలుగా హిందూ మత సంప్రదాయంగా వస్తున్న కుల వివక్షకు వ్యతిరేకంగా అనేకమంది సంఘసంస్కర్తలు మహనీయులు పోరాటం చేశారన్నారు మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా కుల నిర్మూలన జరగాలని స్త్రీ పురుషులు సమానంగా జీవించాలని అనేక పోరాటాలు కృషి చేశారన్నారు. దేశంలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను స్థాపించి ఆ పాఠశాలలకు తన సహచరి అయిన సావిత్రిబాయిని చదివించి ఉపాధ్యాయురలుగా పనిచేశారన్నారు. మానవ హక్కుల కోసం కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అటువంటి మహనీయుల ఆశయాల సాధన కోసం రాజ్యాంగంలో మానవ హక్కులు పొందుపరిచారని అయితే ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మతతత్వాకుల తత్వ ధోరణలను వ్యవహరిస్తూ నియంతృత్వ పాలన సాగిస్తూ మహనీయుల ఆశయాలకు మానవ హక్కులకు తూట్లు పొడుస్తూ దళితులు, మైనార్టీలు, ఇతర కిందికులాలపై కుల వివక్షత చూపుతూ వారిపై దాడులు చేస్తున్నారని ఇది కేవలం మారుమూల పల్లెలలో మాత్రమే జరగలేదని ఉన్నత చదువులు చదివి ఉన్నత అధికారులుగా ఉన్న వారు కూడా ఇలాంటి కుల వ్యవక్ష చూపుతూ

దాడులు చేయడంతో పాటు చంపేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. దళితులు మైనారిటీలు కింది కులాల వారిపై దాడులు అన్ని ప్రభుత్వ అండదండలతోనే జరుగుతున్నాయని ప్రభుత్వ పెద్దలకు పోలీసులు రక్షక కవచాలుగా ఉన్నారన్నారు. కరోనాకాలంలో మాస్కులు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ను పిచ్చివాడిగా ముద్ర వేసి చంపడంతో పాటు అనేకమందిని దాడులు చేయటం చంపటం జరిగిందన్నారు. కడప జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్న డాక్టర్ సి అచ్చన్న ను కూడా ప్రభుత్వ అండదండలతో హత్య చేశారని ఈ హత్యలో కేవలం కొంతమంది మాత్రమే లుంగి పోయారని అసలైన నిందితులు తప్పించుకుంటున్నారని ఈ కేసు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపిస్తే లోటుపాట్లు తెలుస్తాయి అన్నారు. రాష్ట్రంలో దళిత మైనారిటీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి పోనివ్వకుండా ముందస్తు అరెస్టులు చేయడం జగన్ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్, సి.సుబ్రహ్మణ్యం నగర సహాయ కార్యదర్శి కేసీబాదుల్లా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి దస్తగిరి, వి గంగా సురేష్, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓబయ్య, ప్రధాన కార్యదర్శి మునయ్య, లింగన్న, ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఎస్కే మైనుద్దీన్, ఆర్‌సిపి నాయకులు మక్బుల్, ప్రసాద్, శంకర్, తస్లీమా తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమే: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టంచేశారు. వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతినగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కలియతిరిగారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. సంక్షేమ పలాలు అందుతున్నాయా లేదా అంటూ వాకబు చేశారు. ఇందుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామానికి విచ్చేసిన అవినాష్‌రెడ్డికి పూలవర్షం కురిపించారు. మహిళలు తిలకందిద్ది హారతులు పట్టారు. అనంతరం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తికావస్తోందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనే మా భవిష్యత్- జగనే మా నమ్మకం స్టిక్కర్ కార్యక్రమానికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పరుగులు

తీయడంతో మరోసారి జగనే ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్ష చూస్తే రాబోవు కాంలో మళ్లీ వైసీపీ ప్రభుతం అధికారం చేపడతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించాలని అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక క్రిష్టియన్ కాలనీలో అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మన ఊరు - మన పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రతి హరిజన వాడలో మూడు రోజుల పాటు అంబేద్కర్ చిత్రపటానికి ఊరేగింపు చేస్తామన్నారు. నేటి యువతకు అంబేద్కర్ సేవలు తెలియజేయడం కోసం ఊరేగింపు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. ప్రస్తుతం అంబేద్కర్ ఆశయాలను కొన్ని ప్రభుత్వాలు అణుగ దొక్కుతున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో కూడ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు వి. నాగన్న, అంబేద్కర్ సేవా సమితి సభ్యులు జి. శేఖర్, టీచర్ ఓబులేసు, మాణిక్య రావు, నర్సయ్య, కరుణాకర్, కుమార్, మైఖేల్, డేవిడ్,సత్యమయ్య,ఆంథోనీతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల బీసీల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపరెడ్డి శివ కొండారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించి మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఇవే మా ఘన నివాళుల అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయ కుమార్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది

ఉప ముఖ్యమంత్రి యస్.బి అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు.. ప్రజల మధ్య సోదరభావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, యస్.బి అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కడప నగరం అంగాడివీధిలోని మసీద్ ఏ హుస్సేనీయ నందు లో 37వ డివిజన్ ఇంచార్జి రిజ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'దావతే ఇఫ్తార్' విందు కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, వైసీపీ, మైనారిటీ నాయకులు అఫ్జల్ ఖాన్, డాక్టర్ సోహైల్ అహమ్మద్, కాల్ టాక్స్ హఫీజుల్లా, సుబాన్ బాషా, సంఘం జాహీరుద్దీన్, డివిజన్ ఇంచార్జి రిజ్వాన్,ఇతర కార్పొరేటలు షేక్ మహమ్మద్ షఫీ, బసవరాజు, ఆరీఫుల్లా, మత గురువులు, ముస్లిం ప్రముఖులు, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, మాజీ కార్పొరేటర్ జాకీరుద్దీన్, వైసీపీ నాయకులు, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల వ్యవధి ప్రణాళిక పెట్టుకొని

పనులన్నీ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోండి

ఎమ్మెల్యే పి.రవి రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : ఆరు నెలల వ్యవధి ప్రమాలిక పెట్టుకొని పనులన్నీ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే. పి రవి రెడ్డి హాజరయ్యారు. కౌన్సిలర్ సమావేశం ఏర్పాటు నగర పంచాయతీ కమిషనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నగర చైర్మన్ మోపురి అధ్యక్షతన సమావేశం మొదలైంది. 13 అంశాలను కౌన్సిల్ సమావేశంలో చదివి వినిపించిన సీనియర్ అసిస్టెంట్ రాము ఈ విషయం కౌన్సిలర్లు వినగా 13 అంశాలను కౌన్సిల్ సమావేశంలో చదివినవి ఆమోదం తెలిపిన మున్సిపల్ చైర్మన్ మార్పూరి మేరి కమలాపురం నగరం అభివృద్ధి పనులకు గాను 10 కోట్ల 17 లక్షల 600 రూపాయల ఖర్చుకు ఆమోదం తెలిపిన కౌన్సిల్ సమావేశం. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో పెట్టిన అభివృద్ధి పనులు అన్నిటిని కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తయ్యేందుకు అధికారులు కృషి చేయండి. చేసే పనుల్లో లోపాలు లేకుండా ఇంకొకరు విమర్శలకు తావివ్వకుండా నాణ్యతలో రాజీ పడకుండా చూడండి. డ్రైనేజీ పనులు పూర్తి కావచ్చాయి క్రాస్ జాయింట్లు చేయకపోవడం వల్ల వర్షపు నీరు వచ్చి రోడ్లపై నిలుస్తూ ప్రజలందరికీ ఇబ్బంది జరుగుతుంది. వాటిని త్వరితగతన పూర్తి చేయాలని అధికారులు కోరిన ఎమ్మెల్యే. ఈ పనులన్నీ పూర్తయితే మనం అనుకున్న విధంగా కమలాపురం నగరం అభివృద్ధి చెందుతుంది అన్నారు. నగర పంచాయతీ కార్యాలయానికి టెండర్లు పిలవడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 85 సెంట్లు స్థలం సేకరించాము త్వరలో ప్రారంబిస్తాము. కమలాపురం నగరం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించండి విమర్శలకు తావు లేకుండా అభివృద్ధి చేద్దాం తెలిపారు. అంతకుముందే విగ్రహాల నిర్మాణానికి సహకరించండి.. ఆర్యవైశ్య నాయకులు. నగర పంచాయతీ పరిధిలోని గ్రామ చావిడి వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని, ఖాజీపేట రోడ్డు లోని సీతాలమ్మ గుడి వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని నిర్మించుట కొరకు అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని కోరిన ఆర్య వైశ్యులు. నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం కొరకు వుంచి అమోదం తెలిపేందుకు సహకరించాలని వినతిపత్రాన్ని సమర్పించిన ఆర్యవైశ్య నాయకులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కౌన్సిల్ సమావేశంలో ఆమోదిస్తామని ఒక మంచి సైజు లో విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య నాయకులకు తెలియజేశారు. ఈ కౌన్సిలర్ సమావేశంలో వైస్ చైర్మన్ మొహమ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ముని రెడ్డి నిఖిల్ రెడ్డి మోహన్ రెడ్డి కౌన్సిలర్‌లు. నగర కోఆప్షన్ సభ్యులు అంబటి సురేషు, పైజులు, ఇర్ఫాన్ భాష, రెడ్డి కరీం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షఫీవుల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : అణగారిన సామాజిక వర్గాల్లో చైతన్యం నింపి వారి విద్యావ్యాప్తికి కృషి చేసిన మహాధీరుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఒంటిమిట్ట మండల బీసీ నాయకుడు మీనుగ వెంకటరమణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక కోదండరామ వెనుకభాగాన మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకుడు చింతగింజల సుబ్రమణ్యం, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ శ్రీహరి, చేకూరి బాలకృష్ణ, తమ్మిశెట్టి అయ్యావారయ్య, బొబ్బిలి, ఒంటిమిట్ట ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ అజ్మతుల్లా, పసుపులేటి వెంకటరమణ, లాయర్ రామదాసు, కత్తి చంద్ర, యాగాల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో ఇంటింటికీ స్టిక్కర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక 14వ కౌన్సిల్ వార్డు పరిధిలో మంగళ వారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో కూడిన స్టిక్కర్లను వార్డు ఇన్‌చార్జి, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్ సారధ్యంలో అతికించారు. ఈ సందర్భంగా ఆయన నివాసితులకు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆర్థికంగా లబ్ధి చేకూర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కూడా మరోమారు విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజమే పూలే లక్ష్యం

విశాలాంధ్ర-పులివెందుల: అసమానతలు లేని సమాజ నిర్మాణమే జ్యోతిరావుపూలే లక్ష్యమని సిఐటియు పులివెందుల ఏరియా గఫూర్ అన్నారు. పులివెందుల పట్టణంలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌లో మంగళవారం జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం గఫూర్ మాట్లాడుతూ విద్య వల్ల వికాసం,వికాసం వల్ల విమోచన,విమోచన వల్ల విముక్తి కలుగుతుందని ఆచరణాత్మకంగా నిరూపించి ప్రజలందరి చేత మహాత్ముడు అనిపించుకున్న వ్యక్తి జ్యోతిరావుపూలే అని,అసమానతలు లేని సమాజం కోసం, దోపిడీ రహిత సమాజం కోసం విద్యను అణగారిన వర్గాలకు అందించడం కోసం ఉద్యమించిన ఆధునిక భారత సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చిన్ననరసింహులు, వీరారెడ్డి, షాబాజ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-పులివెందుల: వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ సీనియర్ మేనేజర్ రాజేష్ అన్నారు. మానవతా సంస్థ సహకారంతో స్థానిక ఏపీజీబీ వద్ద శ్రీ లక్ష్మీ కృష్ణ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు ఈ చలివేంద్రానికి సింహాద్రిపురం మండలం కాంబల్లె మాజీ సర్పంచ్, టిడిపి శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి వాటర్ ఫ్రిజ్‌ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వేసవిలో సాధారణంగా ఎండ తీవ్రత ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల సగటు మనిషి దాహార్తి తీర్చుకునేందుకు ఉపశమనం కలిగిస్తాయన్నారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొందరు ముందుకు వచ్చి ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, సభ్యులు జి చంద్రశేఖర్ రెడ్డి విశ్వనాథరెడ్డి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి ఏపీజీబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

జేవీకే స్టాక్ పాయింట్ పరిశీలన

విశాలాంధ్ర - వల్లూరు : జగనన్న విద్యా కానుక నాలుగో విడత స్టాక్ పాయింట్‌గా ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసినట్లు జె.వి.కె డిస్టిక్ అబ్జర్వ్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుకల స్టాక్ పాయింట్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందే అన్ని పథకాలు పథకాలములో అందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ సంబంధించి సకాలంలో అందించాలన్నారు. అసిస్టెంట్ సిఎంఓ దశరథ రామిరెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఎమ్మార్సీ సిబ్బంది ఓబయ్య శైలజ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర`మంలో మొదటగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటంకు ఉప గ్రంథ పాలకులు పవన్‌కుమార్ పూలమాలలు వేసి నివాళల ర్పించారు. అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో కులవివక్ష, అంటరానితనం పైన అలుపెరుగని పోరాటం చేశారని వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం మహిళలకు విద్యావకాశాలు కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు బాబ్జీ, సుబ్రవ ఎ్యం, శ్రీనివాసాచారి, ప్రదీప్, రామ్ ప్రతాప్, నాగలక్ష్మి,సుబ్బమ్మ, హరిక్రిష్ణ, శేఖర్ రెడ్డి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కొండాపురం: అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజికవర్గంలోని ప్రవేశించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఆయనతో కలిసి అడుగులు వేశారు. యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిశ్యత్తు అని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని అందువల్లే ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి పాదయాత్రలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జమ్మలమడుగులో దేవగుడి భూపేష్‌రెడ్డి నాయకత్వం కోసం కూడ ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, శివ, నాగిరెడ్డి, నారపరెడ్డి, మధు, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం

ఎమ్మెల్యేని కొనియాడిన పలువురు వక్తలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో కులపరమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపడానికే తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు బీసీ నాయకులు ఏసురత్నం, కడప నగర మేయర్ సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ అమర్ నాథ్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులను కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ వైద్యశాల దగ్గర ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ సమాన న్యాయం అవసరమని భావించి అణగారిన వర్గాలకు చేయూత అందించారన్నారు. పూలే ఆశయాలకై శ్రమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్య, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, బిసి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, సర్పంచులు కోటగుండ్ల గోపి,మల్లెం ఈశ్వరయ్య, కొరెడ్డి సిద్దయ్య, ఇనమాల మహేష్, తిరుపతి సూరి, ఎంపిటిసి లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాపూరు ఘాటులో మూగజీవాలకు ఆహారము, నీళ్లు ఏర్పాటు

విశాలాంధ్ర-చిట్వేలి : రాపూర్ ఘాట్ లో వానరములకు నీళ్ల ట్యాంకర్ ద్వారా నీరు తీసుకుని పోయి మరలా కొత్తగా ఐదు తొట్లు ఏర్పాటు చేసి వానరలు ఎక్కడైతే ఎక్కువ ఉన్నాయో అక్కడ రెండు రెండు తొట్లు పెట్టడం జరిగింది. ఆహారం వెజిటేబుల్ భోజనం, టమోటాలు పంచడం జరిగింది. అలాగే రాపూరు ఘాటులో గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు 50 నుంచి 60 కుక్కలు ఘాట్‌లో వదలడం జరిగింది. కొన్ని చనిపోయాయి. వాటిల్లో ఒక ఆడకుక్క ఐదు తెల్ల పిల్లలను జన్మ నిచ్చింది. వాటి సంరక్షణకు ఆకేపాటి వెంకట రెడ్డి తన వంతు సాయంగా ఆ పిల్లలకు ఏడు మంగళవారాలు వాటికి పాలు, బిస్కెట్లు రోజు తర్వాత రోజు పాలు బిస్కెట్లు తీసుకొని పోయి మా టీం సంరక్షణస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిరావు, మధు, మనిశేఖర రెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పంపిణీకి పగడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-గాలివీడు:ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వనరులు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'జగనన్న విద్యా కానుక' (జేవీకే) కిట్ల పంపిణీకి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా జెవికె-4 స్పెషల్ ఆఫీసర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నాలుగో సంవత్సరం ప్రభుత్వం సరఫరా చేసే జగనన్న విద్యా కానుక లోని వస్తువులను నిల్వజేసే మండల కేంద్రాలను ఆయన పరిశీలించారు.అందులో భాగంగా మంగళవారం గాలివీడు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఎంఈఓ చక్రేనాయక్ తో కలసి సందర్శించారు. జగనన్న విద్యా కానుకలను నిల్వ చేయడం, నమోదు చేయడం, వస్తువులను కిట్ గా చేసి పాఠశాలలకు పంపిణీ చేయడం ఎంఈఓ అధ్యక్షతనఉండే టీంచూడాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర -రాజంపేట: మహాత్మా జోతీరావు పూలే 196వ జయంతి సందర్భంగా మంగళవారం భారతీ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజంపేటలోని అంబటి రామస్వామి పార్కు నందు గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగల ఆదినారాయణ లు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త, శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి టి రమణ పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సుభద్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పి మహేష్, బిజెపి సీనియర్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలోఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు,మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలోపూలే విగ్రశానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. రాజంపేట యూత్ కన్వీనర్ స్పోర్ట్స్ మల్లి,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వసంతల రాజా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో అంటరానితనాన్ని రూపుమాపారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ హక్కుమహిళ శివయోగి సుధారాణి,రెడ్డి ముని,మహేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ఎస్ మనీ, బీసీ హక్కుల పోరాట సమితి కేవీ పల్లి మండల అధ్యక్షులు సిద్దయ్య, రెడ్డిటీడీపీ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా విస్తృతంగా పాల్గొన్నారు.ప్రతి గడప,గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ప్రతి ఇంటికి ఆయనే స్వయంగా అంటించారు. ఈ సందర్భంగా హబీబ్ మాటలాడుతు ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న కుల మత పార్టీ అనే విభేదాలు లేకుండా జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారమని తెలిపారు.. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని మరియు గ్రామాల్లో ఉన్న నీళ్ళు, రోడ్లు, విద్యుత్ సమస్యలు సంబంధిత అధికారులకు సచివాలయ సిబ్బందిని ఆదేశించామని తెలిపారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: అన్నమయ్య జిల్లా మదనపల్లి ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందస్తు అక్రమ అడ్మిషన్లను, ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తుమ్మల లవకుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చైతన్య నారాయణ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్స్ పేరుతో లక్షల రూపాయలు విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. అడ్మిషన్ ఫీజు, బుక్స్ ఫీజు ,హాస్టల్ ఫీజు, పాకెట్ మనీ ఫీజు, యూనిఫామ్ ఫీజు, స్కూల్/కాలేజ్ ఫీజు, మరియు ఇతరేతర ఫీజులతో విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా పీల్చుస్తున్నారన్నారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా చైతన్య ,నారాయణ విద్యాసంస్థల అక్రమ అడ్మిషన్స్ ను, ఫీజుల దోపిడీని అరికట్టాలని మరియు అదే విధంగా విద్యార్థులు ఒత్తిడికి గురి అయి ఆత్మహత్యల పాలు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా చైతన్య, నారాయణ విద్యాసంస్థల ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్నటువంటి చైతన్య ,నారాయణ విద్యా సంస్థల పైన అదే విధంగా అక్రమ అడ్మిషన్ల పై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా నాయకులు వినయ్ కుమార్,ఓబులేసు, వైశాలి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సచివాలయ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా సచివాలయ ఉద్యోగుల అధికారి మనోహర్ రాజు సిబ్బందికి తెలియజేశారు మంగళవారం సంబేపల్లి గున్నికుంట్ల సచివాలయాలను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు సిబ్బందికి తగు సూచనలు సలహాలను ఇచ్చారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు సత్వర సేవలను అందించాలన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయాల కోఆర్డినేటర్ నరేష్ సర్పంచ్ రామచంద్ర ఎంపీడీవో నరసింహులు ఈ ఓ ఆర్ డి రవీంద్ర పంచాయతీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడాపై భగ్గుమన్న విభేదాలు

మా నమ్మకం నువ్వే జగనన్న.. కానీ ఎమ్మెల్యే పై నమ్మకం లేదంటూ పోస్టర్లు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట నియోజకవర్గంలో అధికార పార్టీ వైసిపి నేతల్లో వర్గ బేధాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పట్ల కొందరు పార్టీ వర్గీయులు మధ్య దూరాలు పెరుగుతున్నాయని చెప్పక తప్పదు. మా నమ్మకం నీవే జగనన్న అనే స్టిక్కర్ కార్యక్రమంలో భాగంగా కొందరు దుష్ప్రచార కార్యక్రమానికి నాంది పలికారు. ఇందులో భాగంగా మంగళవారం మేడా వెంకట మల్లికార్జునరెడ్డి పై బురద చల్లుతూ మా నమ్మకం నీవే జగనన్న కానీ రాజంపేట ఎమ్మెల్యే మేడం మల్లికార్జునరెడ్డి మీ మీద మాకు నమ్మకం లేదు ఇట్లు మోసపోయిన వైఎస్సార్సీపి నాయకులు మరియు కార్యకర్తల పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు గోడ పత్రాలు ముద్రించినవి వీధుల్లో టీ కేంద్రాల వద్ద అంటించారు. ఇలా ఎమ్మెల్యేను అపఖ్యాతి చేయడాన్ని ఎమ్మెల్యే మేడా వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు.పొమ్మనలేక పొగబెట్టిన చందంగా ఆ పార్టీ వ్యక్తులే అనుకూల శత్రువులుగా వ్యవహరించడం పట్ల పార్టీని గట్టెక్కించడం కష్టతరంగా ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.వెంటనే తేరుకున్న మేడా వర్గీయులు పట్టణ కేంద్రంలో అతికించిన పోస్టర్లను తొలగించారు. అయితే మేడా వర్గంలో అసంతృప్తి వర్గం ఈ పని చేశారా లేదా మేడా వ్యతిరేకవర్గం చేశారా అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే మన్నూరుకు చెందిన

పోలిచర్ల కుమార్ ను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.వైకాపా అధిష్టానం వర్గం ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారో వేచి చూడక తప్పదు.

కలకలం రేపిన ఎమ్మెల్యే మేడా పోస్టర్లు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్న నువ్వే మా భవిష్యత్తు"- "మా నమ్మకం నువ్వే జగన్ " అనే కార్యక్రమానికి సంబంధించిన టైటిల్ ను వినియోగించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ అదే సమయంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పైన విశ్వాసం లేదంటూ నిరసన రూపంలో పోస్టర్లను అంటించడం పట్టణంలో చర్చనీయాంశమైంది.

మహాత్మ జ్యోతిబా పూలే జయంతోత్సవం వేడుకలలో కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అందరికీ ఆదర్శప్రాయుడు శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే అని కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని మాండవ్య నది హై లెవెల్ బ్రిడ్జి వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి 197వ జయంతి సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతోత్సవం వేడుకలు సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జీవనశైలి గురించి మనమందరం చాలా నేర్చుకోవాల్సి ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కలెక్టర్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్ లు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, బీసీ సంఘం నాయకులు విజయ భాస్కర్‌లు జ్యోతిబాపూలే జయంతోత్సవ వేడుకలలో మాట్లాడారు. రాయచోటి పట్టణంలోని మాండవ్య నది హై లెవెల్ బ్రిడ్జి వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, బీసీ నాయకులు విజయభాస్కర్, జిల్లా అధికారులు, బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కలెక్టరేట్లో జరిగిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలలో డిఆర్ ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాద్, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వెంకటరమణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణం, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డ్ మెంబెర్ దీన్నేపాడు రవిరాజు, బిసి సంఘాల నాయకులు విజయ భాస్కర్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు యోగనంద బాబు, మేదర సంఘం అధ్యక్షులు నాగార్జున, జిల్లా అధికారులు, బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ఫ్రీ లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు: జాతీయ లోక్ అదాలత్ లకు సంబంధించి ప్రతి దినము నిర్వహించే ఫ్రీ సిట్టింగ్స్ నిర్వహించడం జరుగుతుందని, వాటిని, కక్షిదారులు వినియోగించుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కె. లత అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు నందు ఆమె పోలీస్ అధికారులతో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో మే నెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని, అందులో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు పరిష్కారం కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో మన్నూరు సీఐ కే.పుల్లయ్య, పుల్లంపేట ఎస్సై బీ.సుబ్బారెడ్డి, స్థానిక ఏ ఎస్ ఐ శంకర్ నాయక్, పెనగలూరు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కోర్టు పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర -చిట్వేలి : మండలంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు శ్రీనివాసులు అధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పూలే అణగారిన వర్గాలకు తను చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో విధురవేద మానవ హక్కుల నాయకుడు జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తలకు ఘన సన్మానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తిరుపతి లోని మహతి ఆడిటోరియంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో ఓబులవారిపల్లి మండలం లోని బాలిరెడ్డిపల్లికి వెళ్లే ప్రధాన రహదారి సమీపంలోని వైయస్సార్ నగర్ కుడివైపున గుట్టమీద వెలసిన శ్రీ అలివేలమ్మ శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ధర్మకర్త లు ఎం.రమేష్ బాబు పాడిన శ్రీతుంబుర నారద పాటకు, ఎంఎస్ పద్మావతి పాడిన అన్నమయ్య కీర్తనల పాటలకు ఆడిటోరియంలో ఇద్దరికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

పూలే అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-సుండుపల్లె : అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, బహుజన సోషలిస్ట్ పార్టీ నాయకులు నాగేంద్ర అన్నారు. సుండుపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు, బలహీన వర్గాల పేదల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అన్నారు. పూలేను యువత స్ఫూర్తిగా తీసుకోని, పూలే ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, నాగరాజా, చెరువు వెంకటరమణ, మహదేవ, శ్రీనివాసులు, వెంకటేష్, దేరంగుల వెంకటేష్, ఆచారి, రమణ, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త పూలే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన పేద బడుగు బలహీన వర్గాల హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని సీనియర్ నాయకులు గడ్డం చంగల్ రాజు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా మంగళవారం చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ వైద్యశాల వద్ద నూతనంగా నిర్మించిన పూలే కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సమాన న్యాయం అవసరమని భావించి అణగారిన వర్గాలకు చేయూత అందించారన్నారు. పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు వాచర్ల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఊటుకూరు చలపతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బత్తల సుబ్రమణ్యం తదితరులు నినాదాలు చేసి పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

బికేఎంయు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గ బికేఎంయుయు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప, సిపిఐ సహాయ కార్యదర్శి పి మహేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నెల్లూరు జిల్లాలో చంద్ర రాజేశ్వరరావు ప్రారంభించారని అప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ఎర్రజెండాలు నాటి నిరుపేద దళిత,గిరిజనులకు, అణగారిన వర్గాలకు చెందిన లక్షలాది నిరుపేద కుటుంబాల వారికి ఎర్రజెండాలు నాటి కోనేరు రంగారావు కమిటీ సిఫారసు ప్రకారం ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు ప్రభుత్వ ఇవ్వాలని నినాదంతో భూ పోరాటాల ద్వారా నిరుపేదలకు పంచిన ఘనత ఒక ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంకే దక్కిందని వారు కొనియాడారు, రాజంపేట నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. రాజంపేట నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా పందు గోల మణి, సలహాదారుడు గానుగపెంట ఆదినారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు బీదం రాజశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బమ్మ, సేలం నరసింహులు, గంగాధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుడిసె నరసింహులు, సహాయ కార్యదర్శులు రవి, అరుణ, రూపెనమ్మ, ట్రెజరర్ సుజాత, కమిటీ సభ్యులు లక్ష్మీదేవి, విజయమ్మ, వెంకటమ్మ, రమణ, కే నారాయణ, హుస్సేన్ బి, వీరితోపాటు మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి కేశం ప్రసాద్, ఏఐటిసి సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, రాజంపేట పట్టణ కార్యదర్శి సిసింద్రీ, బి కే ఎం యు పెనగలూరు మండల అధ్యక్షులు రేపూరి శంకరయ్య, పెనగలూరు మండలం సిపిఐ సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మర్రి సుమిత్ర

విశాలాంధ్ర- రామాపురం : కుల వ్యతిరేక సామాజిక సంఘసంస్కర్తగా సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతి సందర్భంగా స్థానిక పాత రామాపురంలోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ పునర్నిర్మాణానికి పూలే కృషి చిరస్మరణీయమన్నారు. సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు, మద్యపానం, ధూమ పానానికి వ్యతిరేకంగా మహిళలు విద్యావంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించి భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలను చేసి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళల విద్యాప్రతాతగా కీర్తింపబడినరన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు సుబ్బమ్మ కళ్యాణి సిపిఐ నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పూలే నేటి యువతరానికి ఆదర్శం: స్టేట్ కన్వీనర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో అన్యాయాలను రూపుమాపడానికే తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు కొనియాడారు.పూలే 197 వ జయంతి సందర్భంగా మంగళవారం చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ వైద్యశాల వద్ద నూతనంగా నిర్మించిన పూలే కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే నేటి యువత రానికి ఆదర్శం అన్నారు. అట్టడుగు వర్గాల ఆరాధ్య దైవం అన్నారు. అంటరానితనం నిర్మూలనకు వీరోచిత పోరాటం చేసిన నవయుగ వైతాళి కుడు అని పేర్కొన్నారు.బిజెపి అసెంబ్లీ ఇంచార్జి గడ్డం చంగల్ రాజు, వాక్చర్ల సుబ్బారావు, ఊటుకూరు చలపతి ,శంకర్ రాజు, బాబు,మణి, రమేష్ తదితరులు పాల్గొని పూలే కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-కలికిరి :-స్థానిక మండలంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని కలికిరి రెడ్డి వారి పల్లి గ్రామం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం మండల కన్వీనర్ రెడ్డప్ప మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి ఇంటికి పోయి అడిగి తెలుసుకుని వారి సంతృప్తిని జగన్కు మద్దతు పలకాలని తెలపడం జరిగింది ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించి లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలున్న పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి కార్యక్రమాలు పథకాలు వివరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి ప్రచారం చేస్తూ మానమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను లబ్ధిదారుల సంతృప్తి పడే విధంగా అతికిస్తున్నట్లు తెలియజేశారు. బీడీ కాలనీ నందు ఇందిరమ్మ కాలనీ నందు వైయస్సార్ నాయకుడు విహారి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకుడు మల తోట నరేష్, నాయకులు మధు రెడ్డి, జిల్లా ఎస్ఎస్ఎల్ కార్యదర్శి వి హరి, వార్డు మెంబర్ ఖాదరవల్లి విశ్వనాథ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని అయన గ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు ,బలహీన వర్గాల, పేదల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అన్నారు. ఉద్యమ కర్త, సంఘ సేవకుడు, సామాజిక తత్వవేత్త, అభ్యుదయవాది ,నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోని , పూలే ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్, నారాయణ, వంశీ, శశికుమార్, వెంకటేష్, అమీర్ భాష, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై సమీక్షించిన శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: నియోజక వర్గంలోని విద్యుత్ సమస్యలపై ఏపి ఎస్ పి డి సి ఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డితో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. రైతులకు,వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ సూచించారు. నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో నిర్మితమవుతున్న 33 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులుపై ఆయన ఆరా తీశారు. గాలివీడు మండలంలోని అరవీడు,చీమల చెరువుపల్లె లలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నియోజక వర్గ పరిధిలోని రైతులకు 2500 విద్యుత్ కనెక్షన్లు అందచేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఏఈఈ నరేంద్ర నాధ్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కులవివక్ష'కు వ్యతిరేకంగా పోరాడిన జ్యోతి రావు పూలే



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సామాజిక అసమానతలను ఛేదించిన కాంతి రేఖ జ్యోతిభా పూలే 196 జయంతి సందర్భంగా స్థానిక వ్యయసాయ మార్కెట్ కూడలిలో ఉన్న మహాత్మ జ్యోతిభా పూలే విగ్రహనికి పూలమాలలు వేసి వినమ్రమైన నివాళులర్పించారు. కార్యక్ర మంలో మలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,భారతీయ అంబెద్కర్ సేన అన్నమయ్య జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూసామాజిక తత్వవేత్త, ఉద్యమకా రుడు, సంఘసేవకుడైన పూలే.. దేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు. స్త్రీలకు విద్య నిషేధమని ప్రవచించిన మనుస్మృతిని తిరస్కరించి, మహిళలకు అండగా నిలిచాడు. స్త్రీల విద్యకోసం ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు .కార్యక్రమంలో మలమహనాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుబాష్,బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాదేషా వల్లి,రాష్ట్ర పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు ధనాసి వెంకట్రా మయ్య,బాస్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున, మలమహనాడు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్, కార్యవర్గ సభ్యులు పాటూరి ప్రసాద్,తుమ్మల రవికుమార్,గుండ్లురూ రవీంద్ర,ఆటో కార్మికులు పి.రెడ్డి బాషా,వెంకటేష్,హరి, బాబాయ్,రెడ్డిశేఖర్, శివానాయక్,తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాలను అరికట్టాలని గోపవరం తాసిల్దార్‌కు సిపిఐ వినతి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలోని గోపవరం మండల పరిధిలో భూ కబ్జాల పరంపర కొనసాగుతూ ఉందని ప్రధానంగా సర్వే నెంబర్ 957/2, 903, 811, 1029 నెంబర్లలో కొంతమంది అధికార పార్టీ నాయకులు, నకిలీ పట్టాలు తయారు చేసే ముఠా చెలరేగిపోతున్నారని తక్షణమే విరిపోయిన చర్యలు తీసుకోవాలని సీపీఐ బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో గోపవరం మండల తాసిల్దారు దామోదర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వ భూములపై కన్నేసిన అధికార పార్టీ నాయకులు మరియు నకిలీ పట్టాల ముఠాల నాయకులు కోట్లాది రూపాయలు ప్రభుత్వ భూములపై కన్నేసినారని సర్వేనెంబర్ 957/2లో టీచర్లకు ఎలాంటి పట్టాలు ఇవ్వకపోయినా దొంగ అగ్రిమెంట్లు, అనుబంధ ఫారాల సృష్టించి ఒక్కొక్క ప్లాటు 80 లక్షల నుండి కోటి రూపాయలు కమ్మ చూపుతున్నారని అదేవిధంగా సర్వేనెంబర్ 903 నందు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి మాన్యం సంబంధించిన తొమ్మిది ఎకరాల 46 సెంటర్లో నకిలీ అగ్రిమెంట్ సృష్టించుకుని కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్నారని ఇందులో ప్రధానంగా అధికార పార్టీ, ప్రజాపక్ష నాయకులు ఉన్నారని హర్ష స్కూల్ పక్కన ఒక నాయకుడు మూడు కోట్ల విలువైన 30 సెంట్ల భూమిని చదును చేసి ప్లాట్లు వేస్తున్న అధికార పార్టీ నాయకుల చేష్టలను రెవిన్యూ అధికారులు సమర్ధించడం శోచనీయం అని తక్షణమే ఆ రెండో ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గోపవరం తాసిల్దార్ దామోదర్ రెడ్డిని కోరగా ఆయన స్పందించి మడకలవారిపల్లె విఆర్ఓ చెన్నకేశవకు రెండు రోజులలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారని వారు తెలిపారు. పట్టణంలోని సర్వే నెంబర్ 811, 1029, డ్రైవర్లు, సౌర వృత్తుదారులకు కేటాయించిన స్థలాలనుకొంతమంది అక్రమార్కులు బినామీ పట్టాల సృష్టించి ఇతరులకు అమ్ముతున్నారని తక్షణమే వీటిని కూడా ఆపాలని వారు కోరారు. బద్వేలు పట్టణంలో జరుగుతున్న భూ కబ్జాల మాఫియాను మొత్తం పేర్లతో సహా ఆర్డీవో, కలెక్టర్‌కి నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, బద్వేలు పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ, జి ఎల్ నరసింహ, నాగేష్, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, నాయకులుపూసల సుబ్బరాయుడు, నాగ సుబ్బయ్య, బొడ్డు చిన్న, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతి అయిన మామిడి తోట

విశాలాంధ్ర- రాయచోటిటౌన్:రాయచోటి మండల పరిధిలోని యండపల్లి పంచాయితీ పెద్దకాల్వ పల్లి కు చెందిన నిమ్మనపల్లి శ్రీనివాసులు రెడ్డి, నిమ్మనపల్లి పెద్దరెడ్డి లకు చెందిన మామిడితోట కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో పెద్ద నష్టం వాటిల్లింది.రైతుల తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సోమవారం మధ్యాహ్నం ముప్పై సంవత్సరాలు వయస్సు కలిగిన 35 ఎకరాల మామిడి తోట చుట్టూ వున్న కంచెకు ఎవరో వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయని తెలిపారు. తోటలో మంటలు చెలరేగుతున్న విషయం అక్కడే వున్న కాపలదారుడు గమనించి సమాచారం ఇచ్చాడన్నారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి గ్రామస్థులతో కలిసి పరుగు పరుగున తోట వద్దకు వెల్లామన్నారు. అగ్నిమాపక వాహనం ద్వారా సిబ్బంది ఓ వైపు, గ్రామస్థులతో కలిసి మేము మరో వైపు ట్రాక్టర్ ట్యాంకర్,బిందెల సహాయంతో మంటలను అదుపుచేసే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదన్నారు.అప్పటికే చెట్లన్నీ దగ్ధమయ్యాయి అని తెలిపారు.ఈ మంటల్లో 100 మామిడి చెట్లు, 80 టేకు చెట్లు, 40 కొబ్బరి చెట్లు,పైపులు,బిందు సేద్యం పైపులు,మోటార్ వైర్లు మంటల్లో దగ్ధమయినట్లు తెలిపారు.గత 30 సంవత్సరాలుగా అల్లారు ముద్దుగా కాపాడుకున్న చెట్లన్నీ కళ్లెదుటే నిలువునా కాలిపోవడంతో మా గోడు ఎవరికి చెప్పుకోవాలని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు పరిశీలించి ప్రభుత్వం ద్వారా మాకు నష్టపరిహారం వచ్చేలా చూసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవస్థాపకులు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూరేవాండ్లపల్లి కు చెందిన మంజునాథ, వీరభద్ర, ఉమాపతి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ సేవలు మరింతగా విస్తృతం చేస్తామన్నారు. యూత్ క్లబ్ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శశిధర్, సభ్యులు భూపేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మరెందరో పూలేలు కావాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాలవేసి నివాళులు అర్పించిన అన్నమయ్య జిల్లా బి.జె.పి ఓ.బి.సి మోర్చా నాయకుడు రేపన.శివ ప్రసాద్ ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ జ్యోతిరావు పూలే ఆధునిక భారతీయ వైతా ళికుడు,తొలి సామాజిక విప్లవకారు డు,బహుజనోద్ధారకుడు,వితంతువులకు చేయూతనిచ్చి నిమ్నవర్గాలకు తనభార్య సాయం తో బాలబాలికలకు పాఠశాలలను నిర్మించిన సాహసవంతుడని గుర్తుచేసుకున్నారు. "సత్య శోధక్ సమాజ్" ద్వారా మానవులంతా ఒకటేనని బోధించాడని ఆయన న్నారు.డా" బి.ఆర్.అంబేద్కర్ మహాత్మాగాంధీ లు పూలేను స్ఫూర్తి దాతగా స్వీకరించారన్నారు.ఆయన స్ఫూర్తితో ముందుకు నడుస్తామని అన్నారు. రాయచోటి నియోజ కవర్గ వ్యాప్తంగా వడ్డెర్ల ఇట్లు 49,500 మరియు బిబీసీల ఓట్ల మొత్తముగా 95 వేల ఓట్లుగా ఉన్నవి కావున రాయచోటి ఎమ్మెల్యే స్థానం బీసీలకు కేటాయించాలని బీఎవరైతే బీసీలను గుర్తించి రాయచోటిలో బీసీలకు టికెట్ కేటాయిస్తారో ఆ పార్టీకే మా బీసీలు ఓట్లు మద్దతు తెలియజేస్తామని...!ఇప్పటినుంచి జ్యోతిరావు పూలే ఆశయాలుగా అనుగుణంగా బీసీల ఐక్యతగా పోరాటం చేస్తామని , పనిచేస్తామని ఆయనన్నారు.ఈ కార్యక్రమంలో బి.సి జె.ఎ.సి నాయకుడు మరియు వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కురపోతుల జీవానందం,ఆర్.టి.సి రామాంజ నేయులు, బి.సి జె.ఎ.సి నాయకులు రెడ్డివరప్రసాద్, బిజెపి రాయచోటి కన్వీనర్ శివ గంగిరెడ్డి , బిజెపి రూరల్ అధ్యక్షుడు వెంకటరామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, చిన్నమండెం మండల అధ్యక్షుడు జయశంకర్ , పట్టణ ఉపాధ్యక్షులు జయచంద్ర,కె.నాగరాజు,భాస్కర్ బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కుమార్ స్వామి రాజా , మట్లి ఎంపీటీసీ రాపూరి శ్రీనివాసులు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రేపన నరేష్, తదితరులు పాల్గొన్నారు

ఆమ్ ఆద్మీ పార్టీని జాతీయ పార్టీగా ఆదరించినందుకు దేశ ప్రజలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆమ్‌ఆద్మీపార్టీకి జాతీయ పార్టీగా హోదా రావడతో ఆ పార్టీ జిల్లా కన్వీనర్ సాజిత్ హుసేన్ ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ రాజధాని ఢిల్లీలో పురుడు పోసుకున్న ఆమ్‌ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఓటుకు నోటు లేకుండా మధ్యం లేకుండా ఎలాంటి జాతిభావాలు లేకుండా వరసగా మూడుసార్లు ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠన్ని కైవసం చేసుకొని విద్య. వైద్యం. ఉచిత విద్యుత్. తాగునీరు. యువతకు పదిలక్షల ఉద్యోగాలు ఇచ్చి ఇతర దేశాలు సైతం భారత్ వైపుచూసేలా చేసి ఢిల్లీ మోడల్ ఆఫ్ ఆప్ అనే విజన్ తో పంజాబ్ లోను కొమ్ములు తిరిగిన జాతీయ పార్టీలకు ఓటమి రుచి చుపించి పంజాబ్ లో సైతం అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ గోవా ఎన్నికల్లో2. సీట్లు. గుజరాత్.ఎన్నికల్లో 5 సీట్లుతో పాటు15శాతం ఓట్లు సాధించి ఇటీవల ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠం కైవసం చేసుకొని పదిఏళ్లల్లో జాతీయ పార్టీగా గుర్తింపు పొందిన సందర్భంగా ఆమ్ ఆద్మీపార్టీ కార్యకర్తలు నాయకులకు అభిమానులకు ప్రజలకు సాజిత్ హుసేన్ శుభాకాంక్షలు తెలియచేస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం ఏపీలోను ఆప్ బలోపేతానికి అందరూ కలిసి ముందడుగు వేయాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు.

ప్రజలవద్దకే పాలనను అందిస్తున్న సీఎం జగన్:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని రాయచోటి వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం శుక్రవారం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోమీ దేవగుడిపల్లె, కురవపల్లె, లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి తోకలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. గడప గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్ పాలన అందిస్తున్నా రన్నారు. విప్లవాత్మక మార్పులుతో, వ్యవస్థలలో మార్పులు తెచ్చి ప్రజల వద్దకే పాలనను తెచ్చారన్నారు. జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలన ఆదర్శంగా, పారదర్శకంగా సాగుతోందన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం:

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సమస్యలుపై ఆయన ప్రజలుతో మనేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అవ్వా బాగున్నారా...అక్కా సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆప్యాయంగా పలకరించారు. దేవగుడిపల్లె లో ఆంజనేయులు తనకు నేతన్న నేస్తం ద్వారా రూ 96 వేలు లబ్ధిపొందడంపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. దేవగుడిపల్లెలో ఆంజనేయులుకు పేరాల్సిస్ కు ఉచితంగా ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం అందిందని తెలిపారు. కురవపల్లె లో గుర్రంకొండ శివయ్య తాను పక్షవాతంతో పూర్తి అనారోగ్య వంతుడ్ని అయ్యానని పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని కోరగా,పెన్షన్ అందేలా సచివాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సంక్షేమ పథకాలు ఆదుకుంటున్నాయి:

ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు తమను ఆదుకుంటున్నాయంటూ దేవగుడిపల్లె గ్రామ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డి ల ఎదుట హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వంలో నాయకుల సిపారసుతోనూ, జన్మభూమి కమిటీలతో పథకాలు అందేవని, ఇప్పుడు ఎవ్వరి సిపారసు లేకుండానే, అర్హత ఉంటే ఇళ్ల దగ్గరకే పథకాలును సీఎం జగన్ గారు పంపిస్తున్నారంటూ వారు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఇంటికీ రెండూ,మూడూ పథకాలు అందాయని,మహిళలకు వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ,కాపునేస్తం, నేతన్న నేస్తం తదితర పథకాలు తమ జీవితాలలో వెలుగులు నింపాయంటూ అక్క చెల్లెమ్మలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట సంతోషం వ్యక్తం చేశారు.

ఇంటి వేల్పు అయిన సీఎం జగన్:

ఇల్లు లేని వారందరికీ ఇల్లును మంజూరు చేసి సీఎం జగన్ పేదల ఇంటి వేల్పు అయ్యారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.దేవగుడిపల్లెలో మండ్ల మల్లయ్య ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహ నిర్మాణాలును పూర్తిచేసి ఎంఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ,జెడ్ పి మాజీ చైర్మన్ దేవనాథ రెడ్డి ల చేతులమీదుగా తన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గడప గడపనా నీరాజనం:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి, దేవనాథ రెడ్డి లకు గడప గడప నా ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం: దేవగుడిపల్లె సచివాలయ పరిధిలో జూన్ 2019 నుండి 2022 మే వరకు వివిధ పథకాల ద్వారా రూ.6,52,06,478 లబ్ది చేకూరింది. వైఎస్సార్ ఆసరా ద్వారా 256 కుటుంబాలకు రూ 33,22,956 , జగనన్న అమ్మఒడి ద్వారా 216 మంది లబ్దిదారు లకు రూ.55,46,000, వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ద్వారా 27 మందికి రూ3,10,555 ,ఇన్ ఫుట్ సబ్సిడీ 102 మందికి రూ 7,05,250 ,సున్నా వడ్డీ ద్వారా డ్వాక్రా సంఘాల లబ్దిదారులు 370 మందికి రూ 12,47,700 చేయూత ద్వారా143 మందికి మందికి రూ49,50,000 ,ఆరోగ్యశ్రీ ద్వారా35 మందికి రూ 10,21,171 లబ్ది పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, ఎంపీటీసీ రమణ, బాబు రెడ్డి, భాస్కర్ రెడ్డి, జయశంకర్ రెడ్డి,రఘునాథ రెడ్డి,చంద్ర, రాజా, కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల ఉపాధ్యక్షుడు ఎజాస్ అలీ ఖాన్,సర్పంచ్ నజీర్ అహమ్మద్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడుచుక్కా అంజనప్ప, కో ఆప్షన్ సభ్యుడుగౌస్ సాబ్, ఎంపీటీసీలు రమేష్, రమణ,శ్యామ్,వెంకటప్ప నాయుడు, రెడ్డెప్ప, సర్పంచులు జగన్నాథ్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, దామోదర్,లక్ష్మీ రెడ్డి, ఆఫ్రోజ్,మాజీ సర్పంచ్ సలీం, వైసీపీ నాయకులు షారుల్లా, జహీర్ ఖాన్,బురన్ ఖాన్,ఏకా, సాధిక్, సుదర్శన్ బాబు,శేషా రెడ్డి, సజాద్ ,గురివి రెడ్డి, సైఫ్ అలీ ఖాన్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది,గ్రామ వలేంటరీలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గ బికేఎంయుయు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప, సిపిఐ సహాయ కార్యదర్శి పి మహేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నెల్లూరు జిల్లాలో చంద్ర రాజేశ్వరరావు ప్రారంభించారని అప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ఎర్రజెండాలు నాటి నిరుపేద దళిత,గిరిజనులకు, అణగారిన వర్గాలకు చెందిన లక్షలాది నిరుపేద కుటుంబాల వారికి ఎర్రజెండాలు నాటి కోనేరు రంగారావు కమిటీ సిఫారసు ప్రకారం ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు ప్రభుత్వ ఇవ్వాలని నినాదంతో భూ పోరాటాల ద్వారా నిరుపేదలకు పంచిన ఘనత ఒక ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంకే దక్కిందని వారు కొనియాడారు, గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు మూడు సెంట్లు ఏర్పాటు చేసి ఇండ్లు నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు కేటాయించి ఇనుము, ఇసుక ఉచితంగా ఇవ్వాలని, రోడ్లు, విద్యుత్తు, మంచినీటి సౌకర్యం, కల్పించాలని గ్రామీణ ప్రాంతాల్లో స్కూలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంతో అలుపెరుగని పోరాటాలు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ బి కే యం యు అని వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు వలసలు పోకుండా, ఇప్పుడు ఉన్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ 600 రూపాయలు పెంచాలని ఉపాధి కూలీలకు ఫస్ట్ ఏడు, షాప్ లో, సంవత్సరములో 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఉపాధి కూలీల చిన్నపిల్లలకు ఆయాలు ఏర్పాటు చేసి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పనులకు రవాణా చార్జీలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి పనిముట్లు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లపై ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పోరాటాలు చేస్తున్నది వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అని వారు అన్నారు. అనంతరం రాజంపేట నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. రాజంపేట నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా పందు గోల మణి, సలహాదారుడు గానుగపెంట ఆదినారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు బీదం రాజశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బమ్మ, సేలం నరసింహులు, గంగాధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుడిసె నరసింహులు, సహాయ కార్యదర్శులు రవి, అరుణ, రూపెనమ్మ, ట్రెజరర్ సుజాత, కమిటీ సభ్యులు లక్ష్మీదేవి, విజయమ్మ, వెంకటమ్మ, రమణ, కే నారాయణ, హుస్సేన్ బి, వీరితోపాటు మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి కేశ0 ప్రసాద్, ఏఐటిసి సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, రాజంపేట పట్టణ కార్యదర్శి సిసింద్రీ, బి కే ఎం యు పెనగలూరు మండల అధ్యక్షులు రేవూరి శంకరయ్య, పెనగలూరు మండలం సిపిఐ సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బొలెరో ఢీకొని కుప్పం రైతుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి:మదనపల్లి-పుంగనూరు రోడ్డు, బసనకొండలోని మొలకలదిన్నె క్రాస్ లో రోడ్డు దాటుతున్న కుప్పం రైతును బొలెరో వాహనం ఢీకొని పరిస్థితి విషమించింది. సోమవారం రాత్రి జరిగిన ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్తూరు జిల్లా కుప్పం మండలం, కాట్నమడుగు కు చెందిన రైతు కృష్ణప్ప 60 మదనపల్లి మండలం బసినికొండ పంచాయితీ, మొలకలదిన్నె క్రాసులో బేకరీ నిర్వహిస్తున్న కొడుకును చూడడానికి సోమవారం రాత్రి వచ్చాడు. బస్సు దిగి కుమారుని బేకరీ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ఓ బొలెరో వాహనం వేగంగా వచ్చి రైతును ఢీకొని ఆగకుండా వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న బాధితుని ప్రైవేట్ వాహనంలో హుటా హుటిన స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించిన పరిస్థితి మరింత విసమించడంతో తిరుపతికి వెళ్లాలని సూచించారు. కుటుంబీకులు అతన్ని వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రూరల్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

నేషనల్ లెవెల్ టెక్నికల్స్ సింపోజియం డిపార్మెంట్ ఆఫ్ హ్యుమానిటీస్

విశాలాంధ్ర-మదనపల్లి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లె మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులు సింపోసియం లో పాల్గొన్నారు. అమృత మరియు అంజుమ్ రెహబార్, . శృతి, వైష్ణవి, తనుశ్రీ, సంధ్య, సానియా మెహక్ మరియు సమీర్. వివిధ సబ్జెక్టులలో బహుమతులు సాధించారు. సింపోసిఎంలో పాల్గొన్న పై విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీ నాగమల్లా రెడ్డి కాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్%ఖ%. సతీష్ బాబు గారు హెచ్ అండ్ ఎస్ డిపార్మెంట్ హెచ్ ఓ డి విజయ భాస్కర్ నాయుడు . అమర్నాథ్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి

విశాలాంధ్ర-మదనపల్లె: ఆధునిక భారతదేశ జాతిపిత, సమసమాజ స్థాపకుడు మహానీయుడు జ్యోతి బాపూలే అని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి అన్నారు.

మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మ పూలే 197 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. జ్యోతిబాపూలే చిత్రపటం ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. బస్ నాయకులు శివ ప్రసాద్ఆ ధ్వర్యంలో అయన 196వ జయంతిలో పీటీయం శివప్రసాద్ స్పష్టీకరణ సంఘుసంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే జీవితం గొప్ప విప్లవ సందేశమని, అయన జీవితాన్ని అధ్యయనం చేసి, ఆచరిస్తే భారతదేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదని, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. మహాత్మా పూలే 196వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక బాస్ కార్యాలయం నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు పూలే చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వీసీకే, మరియు బాస్ నాయకులు పెద్దపాలెం రవిశంకర్, యర్రంవారిపల్లి గంగాధర్, బురుజు జనార్ధన్, బురుజు రెడ్డిప్రసాద్, హైదర్, బి. చంద్ర, వై. చిన్నా, బి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాచుపల్లిలో జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర-సిద్దవటం : సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతున్నాయని నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మండలంలోని మాచుపల్లి గ్రామంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లి సర్పంచ్ మల్లు విజయభాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వినర్ మేకల క్రిష్ణారెడ్డి, గృహసారథులు నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, నారపురెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లిరురల్: యాత్రికులపై తేనెటీగల దాడి చేయడంతో పలువురు గాయపడ్డారు. మంగళవారం బి.కొత్తకోట మండలం హార్సిలీ హిల్స్ కండ్లమడుగు క్రాస్ వద్ద జరిగిన ఘటనపై వివరాలు.. మదనపల్లి బర్మా వీధికి చెందిన జయచంద్ర, రాజమ్మ, జస్మిక, హారిక మంగళవారం హార్సిలీ అందాలను తిలకించడానికి బి కొత్తకోట మండలంలోని హార్సిలీ హిల్స్ కు వెళ్లారు. పకృతి అందాలను తిలకించి తిరిగి స్వగ్రామానికి వచ్చేందుకు హార్సిలీ హిల్స్ కండ్లమడుగు క్రాస్ వద్దకు వచ్చి దిగారు. బస్సు కోసం వేచి ఉండగా ఒక్కసారిగా తేనెటీగలు గుంపు వచ్చి పలువురు యాత్రికులపై దాడి చేశాయి. ఈ దాడిలో మదనపల్లి బర్మా వేదిక చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివిధ ప్రాంతాలకు చెందిన మరి కొంతమంది గాయపడిగా వారిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. తేనెటీగల దాడిలో గాయపడిన వారికి మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి-బెంగళూరు రోడ్డులోని చీకటిపల్లి చెక్పోస్ట్ కర్ణాటక బార్డర్ స్పీడ్ బ్రేకర్ వద్ద గత శుక్రవారం బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డ యువకుడు మంగళవారం చికిత్స పొందుతూ తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో మృతి చెందాడు. ఘటనపై ముదిపేడు పోలీసుల కథనం మేరకు వివరాలు...కురబలకోట మండలం, పిచ్చలవాండ్లపల్లి పంచాయతీ, పందివారిపెంటలో ఉండే చౌడప్ప(35) బెంగళూరు లోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేసేవాడు. ఈ క్రమంలో శుక్రవారం పందివాని పెంటలో వున్న తల్లిదండ్రులను చూడటానికి గత శుక్రవారం బైకులో బయలుదేరాడు. ఇంటికి వస్తుండగా మదనపల్లి చీకలబైలు సరిహద్దు చెక్పోస్ట్ వద్ద ఉన్న కర్ణాటక బార్డర్లో స్పీడ్ బ్రేకర్ పై బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు అతనికి మదనపల్లిలో ప్రథమ చికిత్సలు చేయించి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధ రైతుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లి.: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళవారం కురబలకోట మండలంలో జరిగింది. ఘటనపై ముదివేడు పోలీసుల కథనం మేరకు.. మండలంలోని బైసాని వారి పల్లి పంచాయతీ పలక వారి పల్లికి చెందిన రైతు కె రామచంద్రారెడ్డి 65 సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో ముదివేడుకు బయలుదేరాడు. స్కూటర్ మార్గమధ్యంలోని కడప క్రాస్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయి అదుపుతప్పిపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రైతును 108 సిబ్బంది చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడని పోలీసులు తెలిపారు.

దూసుకెళ్లిన వాహనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండల కేంద్రంలో ఈచర్ వాహనదారుడు మంగళవారం మధ్యాహ్నం ముందు వెళ్తున్న ఆటోని ఢీకొని ఎదురుగా వస్తున్న స్కూటర్ పైకి దూసుకెళ్లాడు. ఆపై రోడ్డు అనుకుని ఉన్న గ్రంథాలయ భవనంలోకి దూరాడు ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడగా ద్విచక్ర వాహనదారుడు లోహిత్ కుమార్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి గ్రంథాలయ భవనంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద పెను ప్రమాదమే తప్పింది. పోలీసుల వివరాల మేరకు పీలేరు వైపు నుంచి వస్తున్న ఈచర్ వాహనదారుడు ముందు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది నారాయణరెడ్డి పల్లె గ్రామం కైలాసపురంలో నివాసమున్న శాంతమ్మ శ్రీనివాసులు రెడ్డి కుమారుడు లోహిత్ కుమార్ రెడ్డి సంబేపల్లిలోని తన బంధువుల ఇంటిలో ఉన్నట్లు తెలిపారు మీసేవ కేంద్రం వద్దకు ద్విచక్ర వాహనంలో వస్తూ ఉండగా ఎదురుగా ఆటోను ఢీకొన్న ఎల్చర్ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇతనిని ప్రథమ చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కడప కు తరలించినట్టు తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న వాహనం తిరిగి రోడ్డు ఆనుకొని గ్రంథాలయ భవనంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో గ్రంథాలయంలో ఎవరూ లేకపోవడంతో ఇటువంటి ప్రమాదం జరగలేదు. ఈ సంఘటనలో భవనం ముందు భాగం దెబ్బతింది.

వడ్డెర మేధావుల ఫోరం ఆధ్వర్యంలో పూలే జయంతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక లక్ష్మీ థియేటర్ దగ్గరలోని పూలే విగ్రహానికి వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ బీ.సీ జేఏసీ నాయకులు జీవానందం,ఆర్టీసీ తిరుమల రామాంజులు, మాజీ రాష్ట్ర బి.సి డైరెక్టర్ రెడ్డివరప్రసాద్, రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వక కార్యదర్శి కె.నాగరాజు, ప్రజానాట్యమండలి భాస్కర్ యాదవ్,బి.జె.పి ఓ.బీ.సీ మోర్చా నాయకుడు రేపన శివప్రసాద్ పూలమాల వేసి హనివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త ఉద్యమకారు డు సంఘ సేవకుడు సంఘుసంస్కర్త అయిన జ్యోతిరావు పూలేను మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు స్ఫూర్తిదాతగా స్వీకరించారని గుర్తు జేశారు. దళిత బడుగు బలహీన అణగారిన వర్గాల యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిని వారసత్వం గా తీసుకుని ముందుకు పోయి ఉన్నత శిఖరాలను అధిరోహించాల ని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నగరవనం పనులును త్వరితగతిన ప్రారంభించాలి

విశాలాంధ్ర -రాయచోటిటౌన్ :రాయచోటి పట్టణంలో గాలివీడు మార్గంలో ఎగువ అబ్బవరం సమీపంలో 56 ఎకరాలలో నిర్మించనున్న నగరవనం పనులును త్వరితగతిన ప్రారంభించాలని సోషియల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ నాగమణేశ్వరికి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. నగరవనంలో జాగింగ్ ట్రాక్,ప్లాంటేషన్,సోలార్ లైటింగ్, చిల్డ్రన్స్ పార్క్,బోటింగ్, కెఫ్ట్ ఏరియా, పెన్సింగ్ తదితర నిర్మాణాలపై చర్చించారు. ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖల అధికారుల సమన్వయంతో నగరవనం పనులను ప్రారబించాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. డిప్యూటీ రేంజ్ అధికారి రఘు శంకర్ పాల్గొన్నారు.